

# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 275 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 05, సెప్టెంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# గడ్డుకాలంలో.. రాష్ట్ర గర్వం !



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్







హామీల అమల్లో వెలితి.. వెయ్యి రోజుల పాలనపై వెక్కిరింతలు

ప్రజా పాలనను పక్షపాతిగా పాటిస్తున్నారా

కక్ష సాధింపులతో రగిలిపోతున్న కాంగ్రెస్ పార్టీ

రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టేస్తున్నారు

ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా విడమరుస్తున్నారు

6 గ్యారంటీలు అమలు తెలంగాణ ప్రజల్ని మోసగించింది

పకడ్బందీ.... హామీలన్నీ హామిల్లాలాగే మిగిలిపోతున్నాయి !

కాంగ్రెస్ పార్టీ పాలనలో పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు

విద్యా, వైద్యం, ఉద్యోగం, పూర్తిగా కుంటుపడ్డాయి

ప్రజావిశ్వాసానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమని బదులిస్తారు

డాక్టర్ బరిగెల శివ



వెయ్యి రోజులు పూర్తయ్యాయి.. కానీ ఎన్నికల హామీల అమలులో ఇంకా వెలితే కనిపిస్తోంది. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇప్పుడు హామీల అమలుపై ప్రజలు నిలదీస్తున్నారు. ప్రచార ఆర్భాటం పెరిగినా.. పేదలు, రైతులు, మహిళలు, నిరుద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం ఎక్కడన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నప్పటికీ.. కీలక హామీలు ఇంకా పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్య, వైద్యం, ఉపాధి, రైతు సమస్యలు, పింఛన్ల పెంపుపై ప్రభుత్వం మరింత స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ప్రజాపాలన అంటూనే నిరసనలకు దిగుతున్న విద్యార్థులు, కార్మికులు, ప్రజా సంఘాలపై ఆంక్షలు ఎందుకన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారుల తరచు బదిలీలు, పాలనా సమన్వయ లోపాలపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీ ప్రాజెక్టుల ప్రకటనలతో పాటు నిత్యజీవిత సమస్యల పరిష్కారానికీ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఐదేళ్ల పాలనలో ఇప్పటికే వెయ్యి రోజులు ముగియగా.. మిగిలిన 825 రోజులు రేవంత్ సర్కార్‌కు అసలైన పరీక్షగా మారాయి. ఇక మాటలు కాదు.. ఇచ్చిన హామీలను చేతల్లో చూపించి ప్రజా విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన సమయం ఆసన్నమైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

## ఈ పని చేస్తే రేషన్ కార్డు కట్.. తెలంగాణ సర్కారు కఠిన నిర్ణయం

ప్రభుత్వం ఇచ్చిన సన్నబియ్యాన్ని విక్రయిస్తే రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరిక

అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వని సర్పంచుల పదవులు ప్రమాదంలో పడతాయని స్పష్టీకరణ

పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ

కరువు సూచనల నేపథ్యంలో పామాయిల్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం



2



## కొడంగల్ నియోజకవర్గంలో డిగ్రీ, గురుకుల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రేవంత్ పర్యటన

వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు అందుబాటులోకి రావాలని ఆదేశం

భూములిచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్న సీఎం

2

## కొండా సురేఖ తొలగింపుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందన

కొండా సురేఖ తొలగింపు నిర్ణయం బాధాకరమన్న టీపీసీసీ చీఫ్

అయితే పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని స్పష్టీకరణ

హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరిక

పార్టీలోనే కొనసాగితే సురేఖకు అవకాశాలు ఉంటాయని సూచన

సీఎం రేవంత్ రెడ్డి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయరని స్పష్టీకరణ

2



## ఆ పోస్టులతో మాకు సంబంధం లేదు: కొండా సురేఖ స్పష్టీకరణ

తన పేరుతో సర్క్యులేట్ అవుతున్న పోస్టులను ఖండించిన కొండా సురేఖ

క్రమశిక్షణ చర్యల కింద కేబినెట్ నుంచి సురేఖకు ఉద్వాసన

కుమార్తె వ్యాఖ్యలపై ఇచ్చిన షోకాజ్ నోటీసుతో మొదలైన వివాదం

అధిష్ఠానాన్ని బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని రేవంత్ రెడ్డిపై ఆరోపణ

కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేసిన మాజీ మంత్రి



2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

## ఈ పని చేస్తే రేషన్ కార్డు కట్.. తెలంగాణ సర్కారు కఠిన నిర్ణయం

**ప్రభుత్వం ఇచ్చిన సన్నబియ్యాన్ని విక్రయిస్తే రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరిక**

**అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వని సర్పంచుల పదవులు ప్రమాదంలో పడతాయని స్పష్టీకరణ**

**పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ**

**కరువు సూచనల నేపథ్యంలో పామాయిల్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ప్రభుత్వం సంక్షేమ పథకాల కింద అందిస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు అక్రమంగా అమ్ముకుంటే వారి రేషన్ కార్డులను రద్దు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా హెచ్చరించారు. పేదల ఆకలి తీర్చడానికి ఉద్దేశించిన బియ్యాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పూతాని తండాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ప్రసంగించారు. కొంతమంది లబ్ధిదారులు ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యాన్ని బయట అమ్ముకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. ఇది చాలా తప్పుడు పద్ధతని, పేదల కోసం ఉద్దేశించిన పథకాలను దుర్వినియోగం చేయవద్దని హితవు పలికారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి, వారి రేషన్ కార్డులను రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని తేల్చి చెప్పారు. ఇక, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి, ముఖ్యంగా గుడిసెల్లో నివసించే వారికి తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఇళ్ల కేటాయింపులో పార్టీలకు అతీతంగా పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సర్పంచులు తమ పదవులు కోల్పోవాల్సి వస్తుందని గట్టిగా హెచ్చరించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదై పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, తీవ్ర కరువు పరిస్థితులు ఎదురుకావచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పామాయిల్ పంట సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. పామాయిల్ సాగు చేసేవారికి అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని భరోసా ఇచ్చారు. రైతులకు భరోసా కల్పిస్తూ, రఘునాథపాలెం మండలానికి శుక్రవారం రాత్రికే సాగునీటిని విడుదల చేస్తున్నామని, రైతులు మరుసటి రోజు మోటార్లు ఆన్ చేసుకోవచ్చని తెలిపారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్నవారికి బోరుబావుల అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ, మండలంలో రూ.75 కోట్లతో 200 డంపర్ రోడ్లతో పాటు పొలాలకు వెళ్లే దారులను నిర్మిస్తామని ప్రకటించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ఆయన, త్వరలోనే ఒక స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆ పోస్టులతో మాకు సంబంధం లేదు: కొండా సురేఖ స్పష్టీకరణ

**తన పేరుతో సర్క్యులేట్ అవుతున్న పోస్టులను ఖండించిన కొండా సురేఖ**

**క్రమశిక్షణ చర్యల కింద కేబినెట్ నుంచి సురేఖకు ఉద్వాసన**

**కుమార్తె వ్యాఖ్యలపై ఇచ్చిన షోకాజ్ నోటీసుతో మొదలైన వివాదం**

**అధిష్ఠానాన్ని బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని రేవంత్ రెడ్డిపై ఆరోపణ**

**కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేసిన మాజీ మంత్రి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తన కుటుంబానికి సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్‌డేట్", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు. మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లతో సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు. గత నెలలో వరంగల్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారు. సీఎం కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికే ఓటు వేయాలని సీఎం పిలుపునివ్వడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకాశ్ రెడ్డి బరిలో ఉన్నా, తాను పరకాల నుంచి పోటీ చేస్తానని సుస్మిత ప్రకటించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ సంఘం సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయలేరని సురేఖ ఇచ్చిన సమాధానంపై పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. క్రమశిక్షణ సంఘం ఆమెపై కఠిన చర్యలకు సిఫార్సు చేసింది. కాగా, కేబినెట్ నుంచి తనను తొలగించడాన్ని కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని ఆమె ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఈ కుట్ర వెనుక ఉన్నారని విమర్శించారు. అయితే, తాను, తన భర్త కొండా మురళి కాంగ్రెస్ పార్టీని వీడబోమని ఆమె స్పష్టం చేశారు. బీజేపీలో చేరడం లేదా కొత్త పార్టీ పెట్టడం వంటి ప్రచారాన్ని తోసిపుచ్చుతూ "నేను ఎక్కడికీ వెళ్లడం లేదు" అని స్పష్టం చేశారు.

# గడ్డు "కాలంలో "రాష్ట్ర" గర్వం

**హామీల అమల్లో వెలితి**

**వెయ్యి రోజుల పాలనపై వెక్కిరింతలు**

**ప్రజా పాలనను పక్షపాతిగా పాటిస్తున్నారా**

**కక్ష సాధింపులతో రగిలిపోతున్న కాంగ్రెస్ పార్టీ**

**రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టేస్తున్నారు**

**ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా విడమరుస్తున్నారు**

**6 గ్యారంటీలు అమలు తెలంగాణ ప్రజల్ని మోసగించింది**

**పకడ్బందీ.... హామీలన్నీ హామిల్లాలాగే మిగిలిపోతున్నాయి !**

**కాంగ్రెస్ పార్టీ పాలనలో పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు**

**విద్యా, వైద్యం, ఉద్యోగం, పూర్తిగా కుంటుపడ్డాయి**

**ప్రజావిశ్వాసానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమని బదులిస్తారు**

**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధికారం సాగించుకున్నోళ్లదే రాజ్యము అనే విధంగా తెలంగాణ పాలన సాగుతుందని డాక్టర్ బరిగెల శివ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లో మిశ్రమ స్పందన వస్తుందని అన్నారు.రాష్ట్రంలో పెరిగిపోతున్న కుల రాజకీయాల దృష్ట్యా ప్రభుత్వంపై ప్రజలు తీవ్రమైన అసంతృప్తితో కూడిన వ్యతిరేకతను కనపరుస్తున్నారన్నారని ప్రజల అనుమానాలను వ్యక్తపరచారు.రాష్ట్రంలో దేనికి కొదవలేని స్థితి నుండి తెలంగాణ రాష్ట్రాన్ని అంతట నష్టాన్ని చేకూర్చే విధంగా ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక పనులు విచ్చలవిడిగా సాగుతున్నాయి అన్నారు.ఆర్భాటాలకు మాత్రమే అవకాశాలు కల్పిస్తూ అనుకున్న స్థాయి అభివృద్ధిని సాధించకపోగా రాజకీయ కక్షసాధింపులతో రగిలిపోతున్నట్లు కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలు బహిర్గతం చేస్తున్నాయన్నారు. ప్రజలను నమ్మకంతో గెలుస్తాము అనేది పోయి, ప్రజలను నమ్మించి గెలుస్తాను అనే స్థాయి నుండి ప్రజలకు నమ్మకద్రోహం చేసైనా గెలుస్తామనే ధీమా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పెరిగిపోతుండగా తెలంగాణలో కూడా అలాంటి వాతావరణమే ఏర్పడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం పాలిస్తున్న విధానాలు తెలియజేస్తున్నాయి అన్నారు.ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల నెరవేర్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం సముకంగా ఉన్నట్లుగా కనిపించడం లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సదస్సులతో, బహిరంగ సభలతో, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని విపరీతమైన దుబారాగా ఖర్చు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభలు సమావేశాలు తెలియజేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కొన్ని వర్గాలకే సముచిత న్యాయం జరుగుతుందని పేద ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గు ర్తించేస్థాయిలో లేకపోవడం కనీసంలో కనీసానికైనా పట్టించుకోవడం లేదని మాత్రం స్పష్టంగా వెలుగు చూస్తుందన్నారు.మరోవైపు కక్ష సాధింపులతో రగిలిపోతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గిట్టని వ్యక్తులను గిట్టని నాయకులను గిట్టని ప్రతిపక్షాలను తీవ్రంగా వేధిస్తూ దేశంలో జాతీయ కాంగ్రెస్పై ప్రభావం చూపించే విధంగా ప్రజాస్వామ్య వ్యతిరేక పరిపాలన అవలంబిస్తున్నట్లు రాష్ట్ర ప్రజలు తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.వెయ్యి రోజుల పాలనలో అవినీతి అక్రమాలు ఊహించని స్థాయిలో పెరిగిపోవడమే కాకుండా విద్యా, వైద్యం, ఉపాధి,అట్టడుగు స్థాయికి చేరిపోతున్నాయని బాధ వ్యక్తం చేశారు.నిజాయితీపరులేమో నిందల పాలవుతూ కక్ష సాధింపు చర్యలకు బలైపోతుండగా అవినీతిపరులు, అక్రమార్కులు అడ్డదారిలో ప్రభుత్వాన్ని శాసిస్తున్న వ్యక్తులు అద్భుతమైన లగ్జరీ జీవితాన్ని గడపడమే కాకుండా ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని సాధారణ ప్రజలను వాళ్ళ ఆస్తులను అడ్డగోలుగా దోచుకుంటున్న అన్నారు.భూభారతి పేరు మీద రాష్ట్రంలో జరుగుతున్న భూకబ్జా విధ్వాంసాలను రాష్ట్ర ప్రజలు తట్టుకోలేకపోతున్నారని ప్రధానంగా భూభారతి అనే చట్టం ఇప్పటివరకు మేధావులకే అంత చిక్కడం లేదని రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రైవేట్ భూములలో ప్రభుత్వ భూములలో విచ్చలవిడిగా వ్యాపారాలు సాగుతున్నాయని ప్రభుత్వ భూములనైతే నేరుగా కబ్జాలు చేయడం, ప్రైవేట్ భూములనైతే భూభారతి చట్టాన్ని అడ్డం పెట్టుకొని కబ్జాలు చేయడం లాంటివి తెలంగాణ రాష్ట్ర దౌర్భాగ్యం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ శాతం టిడిపి పార్టీకి చెందిన రాజకీయ నాయకులే రాజ్యమేలుతున్నారని మంత్రులతోపాటు ముఖ్యమంత్రితోపాటు ప్రధాన రాజకీయ నాయకులందరూ టిడిపి పార్టీకి అనుబంధ నాయకులేనని చెప్పుకొచ్చారు.రాష్ట్ర ప్రజల్ని అన్ని విధాలుగా సంతృప్తి పరుస్తూ పరిపాలిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పగటి కలలు కంటుందంటూ హెచ్చరించారు.ప్రజలను ఎంత హరిగోశ పెట్టుకుంటున్నారో ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు పసిగట్టకపోవడం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పాలనను గాలికి వదిలేసినట్టుగా ఉందని అన్నారు.రాష్ట్రంలో ఆర్థిక నిధుల దోపిడే కాకుండా, ఆస్తుల నిలువు దోపిడీ,ప్రజాస్వామ్య విలువల దోపిడి, అరాచక శక్తులను పెంచి పోషించే మార్గాలు పైపెచ్చుగా పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. వెయ్యి రోజుల పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రస్తావిస్తూ ఈ క్రింది విధంగా తెలిపారు.

**వెయ్యి రోజుల రేవంత్ పాలన.. హామీలకు దూరం..**

**ప్రచారానికే పరిమితమా ప్రజాపాలన?**

**ఆరు గ్యారెంటీలు ఎక్కడ?..**

**అట్టడుగు వర్గాలకు అందని భరోసా..**

**వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లో ప్రశ్నలు.**

తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఐదేళ్ల పాలనా కాలంలో మొత్తం 1,825 రోజుల్లో ఇప్పటికే వెయ్యి రోజులు పూర్తయ్యాయి. అంటే ప్రభుత్వానికి మిగిలింది కేవలం 825 రోజులే. అయినప్పటికీ ఇంకా సమయం ఉందంటూ అధికార పార్టీ నేతలు చెప్పుకోవడం కంటే, ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశామనే విషయంపై ప్రజలకు స్పష్టమైన జవాబు చెప్పాల్సిన అవసరం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారమంతా కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతమైందనే విమర్శలు వచ్చాయి. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని ప్రభుత్వం చెప్పుకుంటోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారనే అభిప్రాయం ఉన్నప్పటికీ, పాలనలో సమన్వయం లోపిస్తోందనే విమర్శలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఒకవైపు ప్రజాస్వామ్య పాలన అంటూ చెప్పుకుంటూనే, మరోవైపు విద్యార్థి, ప్రజా, కార్మిక సంఘాల ఆందోళనలను అడ్డుకోవడం, అరెస్టులకు పాల్పడడం ఎంతవరకు ప్రజాపాలన అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**కేంద్రంపై పోరాటం ఎక్కడ?**

దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పటికీ, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కులు, పెండింగ్ అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసే ప్రయత్నం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదనే విమర్శలు ఉన్నాయి. తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంతో పోరాడతామని చెప్పిన కాంగ్రెస్ నాయకత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దూకుడు ఎందుకు చూపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ, ఫార్మా సిటీ, మూసీ ప్రక్షాళన, పారిశ్రామిక విధానాలు వంటి భారీ ప్రణాళికలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తున్నప్పటికీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయంలో మాత్రం ఇంకా అనేక హామీలు పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**అధికారుల బదిలీలపై ప్రశ్నలు**

ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఒక శాఖలో పూర్తిగా పని చేసే అవకాశం రాకముందే పదేపదే బదిలీ చేయడం కూడా ప్రభుత్వ పాలనా విధానంపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. తరచూ అధికారుల మార్పులు జరిగితే శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొందరు ఉన్నతాధికారులపై తీవ్రమైన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు అదే అధికారుల్లో కొందరిని కీలక బాధ్యతల్లో కొనసాగించడం కూడా రాజకీయ విమర్శలకు కారణమవుతోంది. అప్పట్లో తప్పు అన్నది ఇప్పుడు ఎలా సరైందయ్యిందనే ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి ఉంది.

**కొన్ని పథకాలు అమలు.. మరికొన్ని హామీలు ఏమయ్యాయి?**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాల అమలు ప్రభుత్వానికి కొంత సానుకూలత తీసుకొచ్చిన మాట వాస్తవం. అయితే వాటి అమలులో ఉన్న లోపాలు, అర్హులందరికీ ప్రయోజనం అందకపోవడంపై ఫిర్యాదులు వస్తున్నాయి. అదే సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు కీలక హామీలు ఇంకా పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, ఆటో కార్మికులకు నెలవారీ భృతి, వ్యవసాయ కార్మికులకు వార్షిక ఆర్థిక సాయం, ఇతర వర్గాలకు ప్రకటించిన పథకాలు ఎప్పుడు అమలవుతాయనే ప్రశ్నలు ఆయా వర్గాల్లో వినిపిస్తున్నాయి. హామీలు ఇచ్చినప్పుడు భారీ ప్రచారం చేసిన ప్రభుత్వం, అమలు విషయంలో మాత్రం ఎందుకు ఆలస్యం చేస్తోంది? అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో ప్రధానంగా వినిపిస్తోంది.

**రైతులు, పింఛన్‌దారుల నిరీక్షణ.**

రైతు భరోసా సాయం సకాలంలో అందకపోవడంపై రైతుల నుంచి ఆవేదన వ్యక్తమవుతోంది. మరోవైపు ఆసరా, చేయూత పింఛన్ల పెంపుపై లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల హామీలను నమ్మి ఎదురుచూస్తున్న ప్రజలకు స్పష్టమైన కాలపట్టికను ప్రభుత్వం ప్రకటించాల్సిన అవసరం ఉందనే డిమాండ్ పెరుగుతోంది.

**ప్రజాపాలన అంటే ఇదేనా?**

ప్రజల సమస్యలను వినడం, నిరసనలకు అవకాశం ఇవ్వడం, విమర్శలను స్వీకరించడం ప్రజాస్వామ్య ప్రభుత్వ లక్షణాలు. కానీ ఆందోళనలకు దిగుతున్న విద్యార్థులు, కార్మికులు, ప్రజా సంఘాలపై ఆంక్షలు, అరెస్టులు వంటి ఘటనలు చోటుచేసుకుంటే కాంగ్రెస్ చెప్పుకుంటున్న "ప్రజాపాలన"పై ప్రశ్నలు రావడం సహజం. మరోవైపు కీలక శాఖలపై సమీక్షలు, పర్యవేక్షణ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజా సమస్యలపై ప్రభుత్వం వేగంగా స్పందించాలనే డిమాండ్ కూడా పెరుగుతోంది.

**వెయ్యి రోజులు పూర్తి.. ఇక మిగిలిన 825 రోజులు కీలకం**


వెయ్యి రోజుల పాలన తర్వాత కూడా హామీల అమలు కోసం ప్రజలు ఎదురుచూడాల్సి వస్తే, ప్రభుత్వంపై సహజంగానే అసంతృప్తి పెరుగుతుంది. భారీ ప్రాజెక్టులు, దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరమే. కానీ నిత్యజీవితంలో ఇబ్బందులు పడుతున్న పేదలు, రైతులు, మహిళలు, కార్మికులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేవలం భవిష్యత్ ప్రణాళికలతో ప్రజలను సంతృప్తిపరచడం సాధ్యం కాదు. వెయ్యి రోజుల తర్వాత రేవంత్ సర్కార్ ముందు ఉన్న అసలు పరీక్ష ఒక్కటే–ఇచ్చిన హామీలను మిగిలిన 825 రోజుల్లో ఎంతవరకు అమలు చేస్తుంది? ప్రభుత్వం ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలి. పాలనలోని లోపాలను సరిదిద్దుకోవాలి. అధికారుల మార్పులు, శాఖల మధ్య సమన్వయం, సంక్షేమ పథకాల అమలు, రైతుల సమస్యలు, పింఛన్ల పెంపు, మహిళలకు ఇచ్చిన హామీలు వంటి అంశాలపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే "ప్రజాపాలన" అనే నినాదం ప్రచారానికే పరిమితమైందనే విమర్శలను ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుంది. వెయ్యి రోజుల పాలన పూర్తయింది... ఇక మాటల కాలం కాదు, మిగిలిన 825 రోజుల్లో హామీలను చేతల్లో చూపించాల్సిన సమయం వచ్చింది. లేకపోతే ప్రజలు ప్రశ్నించే రోజు ఎంతో దూరంలో ఉండదు! అంటూ హెచ్చరించారు.

## కొండా సురేఖ తొలగింపుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందన

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ నిర్ణయం బాధ కలిగించేదే అయినా, పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ కుమార్తె సుస్మిత పార్టీపై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సురేఖ వెంటనే ఖండించకపోవడాన్ని ఏఐసీసీ చాలా తీవ్రంగా పరిగణించిందని మహేశ్ గౌడ్ తెలిపారు. ఆమె వైఖరి అభ్యంతరకరంగా ఉందని, అందుకే క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా అధిష్ఠానం ఈ చర్యలు తీసుకుందని వివరించారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చించడానికి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ప్రధాన కార్యదర్శి వంటి అనేక అంతర్గత వేదికలు ఉన్నాయని గుర్తుచేశారు. వాటిని కాదని బహిరంగంగా మీడియాతో మాట్లాడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. "కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడైనా మాట్లాడేటప్పుడు హద్దులు దాటితే చర్యలు తప్పవు" అని ఆయన అన్నారు. అయితే, కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆమె పార్టీలో ఉంటే భవిష్యత్తులో తప్పకుండా అవకాశాలు లభిస్తాయని సూచనప్రాయంగా చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎవరినీ రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ బీసీలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.

# ఫిర్యాదు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డా?



09/01/2026
Warangal

Dist. Educational Office Warangal 12 JAN 2026

To,
The Headmaster,
GGHS Laxmipuram,
Warangal.

Subject :- Urgent Harassment Complaint & Request for Immediate Action.


I am M.JAMUNA DEVI (SA PD) Physical Education working in this institution from June 19th 2024. I'm filing this formal complaint regarding Verbal Harassment that has created an extremely hostile Environment in the workplace. [Janu Ravi Kumar] has been using abusive language towards me in the staff meeting. He insisted me to sit in front of the school gate and stated in appropriate comments. The most serious incident occured on [08/01/2026 in the staff meeting happened in the location GGHS Laxmipuram Warangal]. This situation being both persistent and severe, making my work place unbearable and none of the staff members including Headmaster were not responding towards this matter.

This situation has severely impacted my work performance and physical illness. I'm psychologically depressed and unable to perform my official duties due to this hostile work environment. I would like to inform the entire staff members, Janu Ravi Kumar will be responsible if anything happens to me and need to be answerable and take complete responsibility of my family.

I look forward to your immediate response & resolution in this matter.

Copy to Headmaster GGHS Laxmipuram, Wgl.
Copy to DEO, Warangal.
Copy to District Collector, Warangal.
Copy to Mahila Commission.

Yours faithfully,
M. Jamuna devi.
(SA PD) Physical Education
GGHS Laxmipuram, Wgl.
Contact No: [illegible]



Prajavani Government of Telangana
https://cpgrams.ts.nic.in/office/grievance.php?TabID=L

Prajavani Prajavani Acknowledgement Receipt

Thanks for the Registration!

| | |
|---|---|
| Name | :M Jamuna Devi |
| Mobile No. | : 9441479552 |
| Address | :Lakshmipuram,Lakshmipuram,Warangal |
| Village | :LAKSHMI PUR |
| Mandal | :WARANGAL |
| Grievance Subject | :State Govt : Miscellaneous |

Your Grievance is Registered vide Registration no. WGRDC/E/2026/00241 On 12-01-2026. Please keep the registration number for all future correspondence. Your Grievance is received by District Collectorate Warangal
Grievance Forwarded To District Education Officer

### మహిళా ఉపాధ్యాయురాలి ఫిర్యాదు పెండింగ్‌లో ఉండగానే అవార్డుకు ఎంపిక.. ఎంపిక ప్రక్రియపై అనేక ప్రశ్నలు

**వరంగల్, 4 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపిక ప్రక్రియపై వరంగల్ జిల్లాలో పలు అనుమానాలు, ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. తోటి మహిళా ఉపాధ్యాయురాలిని అవమానకరంగా, అసభ్య పదజాలంతో దూషించారంటూ ఫిర్యాదు ఎదుర్కొంటున్న లక్ష్మీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు రవికుమార్ పేరు వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు జాబితాలో చోటు చేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా సదరు ఉపాధ్యాయుడిపై జనవరి నెలలోనే జిల్లా విద్యాశాఖ అధికారికి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో పాటు ప్రజావాణిలో కూడా ఫిర్యాదు నమోదు అయినట్లు పత్రాలు వెల్లడిస్తున్న నేపథ్యంలో, ఆ ఫిర్యాదుపై విచారణ పూర్తయిందా? ఏమైనా చర్యలు తీసుకున్నారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. వివరాల్లోకి వెళితే.. వరంగల్ నగరంలోని లక్ష్మీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఎం. జమునాదేవి ఈ ఏడాది జనవరి 9న పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఫిర్యాదు చేశారు. రవికుమార్ తన పట్ల అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తూ అవమానించారని, పాఠశాల స్టాఫ్ మీటింగ్ సమయంలో అనుచితంగా వ్యవహరించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా 06-01-2026న జరిగిన స్టాఫ్ మీటింగ్‌లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారం కారణంగా తనకు తీవ్ర మానసిక వేదన కలిగిందని, పని వాతావరణం ప్రతికూలంగా మారిందని, తన విధుల నిర్వహణపై కూడా ప్రభావం పడుతోందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఫిర్యాదుపై 12-01-2026న జిల్లా విద్యాశాఖ అధికారి, వరంగల్ కార్యాలయ ముద్ర పడినట్లు పత్రాల ద్వారా స్పష్టమవుతోంది. అంతేకాకుండా జిల్లా కలెక్టర్‌కు, మహిళా కోఆర్డినేటర్‌కు కూడా ఫిర్యాదు కాపీలు పంపినట్లు ఫిర్యాదు పత్రంలో పేర్కొనబడింది. సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని బాధితురాలు అధికారులను కోరినట్లు తెలుస్తోంది. అంతటితో ఆగకుండా బాధితురాలు ప్రజావాణిని కూడా ఆశ్రయించారు. 12-01-2026న డబ్ల్యూ.జి.ఆర్.డి.సి/ఈ/2026/00241 రిజిస్ట్రేషన్ నంబర్‌తో ప్రజావాణిలో ఫిర్యాదు నమోదైనట్లు అక్‌నాలెడ్జ్‌మెంట్ పత్రం వెల్లడిస్తోంది. జిల్లా కలెక్టరేట్ వరంగల్‌లో ఫిర్యాదు స్వీకరించబడిందని, అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి ఫార్వర్డ్ చేసినట్లు అందులో స్పష్టంగా ఉంది. దీంతో ఈ ఫిర్యాదు జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి అధికారికంగా చేరిన విషయం పత్రాల ద్వారా వెలుగులోకి వస్తోంది. అయితే ఇంతకుముందే అధికారుల దృష్టికి వెళ్లిన ఈ ఫిర్యాదుపై ఇప్పటివరకు ఏం జరిగింది? విచారణ చేపట్టారా? బాధితురాలి వాంగ్మూలం తీసుకున్నారా? ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడి వివరణ తీసుకున్నారా? విచారణ నివేదిక రూపొందించారా? ఒకవేళ విచారణ పూర్తయితే దాని ఫలితం ఏమిటి? చర్యలు తీసుకుని ఉంటే ఆ వివరాలు ఏమిటి? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉంది. ఇదే సమయంలో వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు జాబితాలో రవికుమార్ పేరు సీరియల్ నంబర్ 45గా ఉండటం మరింత చర్చకు దారితీసింది. ఒక మహిళా ఉపాధ్యాయురాలు అధికారికంగా ఫిర్యాదు చేసిన విషయం జిల్లా విద్యాశాఖ, కలెక్టర్ కార్యాలయాల దృష్టికి వెళ్లినప్పుడు, ఆ ఫిర్యాదు అంశాన్ని పరిశీలించకుండానే అవార్డు కోసం ఎలా ఎంపిక చేశారన్న ప్రశ్నలు ఉపాధ్యాయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అనేది ఉపాధ్యాయుల సేవలు, నిబద్ధత, విద్యార్థుల పట్ల బాధ్యత, విద్యా రంగానికి చేసిన కృషిని గుర్తించి అందించే ప్రతిష్టాత్మక గౌరవం. అలాంటి అవార్డుల ఎంపికలో అభ్యర్థుల సేవా రికార్డుతో పాటు వారిపై నమోదైన అధికారిక ఫిర్యాదులు, క్రమశిక్షణకు సంబంధించిన అంశాలు తదితరాలను పరిశీలించారా లేదా అన్నది ఇప్పుడు ప్రధాన అంశంగా మారింది. మరోవైపు రవికుమార్ పేరును అవార్డుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ ప్రాతిపదికన సిఫార్సు చేశారన్నదీ ప్రశ్నగా మారింది. సిఫార్సు చేసే సమయంలో జనవరిలోనే నమోదైన ఫిర్యాదు విషయం హెచ్‌ఎంకు తెలుసా? తెలిసి ఉంటే దానిని ఎంపిక కమిటీ దృష్టికి తీసుకెళ్లారా? అభ్యర్థి సర్వీస్ రికార్డు, ఫిర్యాదులు, క్రమశిక్షణ అంశాలను పరిశీలించిన తర్వాతే సిఫార్సు చేశారా? లేక కేవలం సేవా వివరాల ఆధారంగానే సిఫార్సు చేశారా? అనే విషయాలపై విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉండగా, సదరు ఉపాధ్యాయుడి వెనుక కొందరు పెద్ద ఉపాధ్యాయ సంఘ నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు పేరు రావడంలో సంఘ నాయకుల సిఫార్సులు లేదా పైరవీలు పనిచేశాయా? ఒకవేళ పైరవీలు జరిగితే ఏ స్థాయిలో జరిగాయి? ఎంపిక ప్రక్రియలో ఎవరి ప్రభావం పనిచేసింది? అనే ప్రశ్నలు కూడా చర్చకు వస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. ఒకవైపు మహిళా ఉపాధ్యాయురాలి ఫిర్యాదు, మరోవైపు అదే పాఠశాల ఉపాధ్యాయుడికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపిక కావడం నేపథ్యంలో అవార్డుల ఎంపిక ప్రక్రియపై పారదర్శకతకు సంబంధించిన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫిర్యాదులోని ఆరోపణలు నిజమా? నిరాధారమా? అన్నది విచారణ ద్వారా తేలాల్సి ఉన్నప్పటికీ, ఫిర్యాదు అంశం పరిష్కారం కాకముందే అవార్డుకు ఎంపిక చేయడంపై అధికారులు వివరణ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి జనవరి 2026లో నమోదైన ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టాలని, ఫిర్యాదుకు సంబంధించిన ఫైల్ నోటింగ్స్, విచారణ నివేదికలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలను పరిశీలించాలని ఉపాధ్యాయ వర్గాలు కోరుతున్నాయి. అలాగే రవికుమార్ పేరును ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు సిఫార్సు చేసిన విధానం, హెచ్‌ఎం సిఫార్సు ఆధారాలు, ఎంపిక కమిటీ పరిశీలించిన రికార్డులు కూడా బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళా ఉపాధ్యాయురాలి ఫిర్యాదుపై విచారణ పూర్తికాకుండానే అవార్డుకు ఎంపిక చేశారా? హెచ్‌ఎం ఏ ప్రాతిపదికన సిఫార్సు చేశారు? ఎంపిక కమిటీకి ఫిర్యాదు విషయం తెలుసా? సంఘ నాయకుల పైరవీలు ఏమైనా జరిగాయా? అన్న ప్రశ్నలకు జిల్లా విద్యాశాఖ సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఆరోపణలు నిజమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిరాధారమైతే సదరు ఉపాధ్యాయుడిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని పలువురు కోరుతున్నారు. మహిళా ఉపాధ్యాయురాళ్ల గౌరవం, భద్రతతో పాటు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రతిష్టను కాపాడేందుకు ఎంపిక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



TEACHERS PARTICULARS OF DISTRICT AWARDS 2026 WARANGAL DISTRICT

| S.No. | Name of the Mandal | Name of the Teacher | Designation | Name of the School | Caste |
|---|---|---|---|---|---|
| 1 | NEKKONDA | B PARAMESHWAR | GHM | ZPHS SURIPALLY | BC |
| 2 | RAYAPARTHY | P JHANSI LAXMI | GHM | ZPHS KATRAPALLY | ST |
| 3 | NARSAMPET | L RAMAKRISHNA CHARY | GHM | GHS NARSAMPET | OC |
| 4 | GEESUGONDA | MD RAZAK | GHM | ZPHS GANGADEVIPALLY | OC |
| 5 | CHENNARAOPET | K SANTHOSH KUMAR | SA ENGLISH | ZPHS UPPARAPALLY | OC |
| 6 | CHENNARAOPET | EDHUNURI RAVINDER REDD | LFLHM | MPPS CHENNARAOPET | OC |
| 7 | CHENNARAOPET | N. RAVI | SGT | MP UPS AMEENABAD | BC |
| 8 | CHENNARAOPET | N PAVANI | SGT | MP UPS YELLAYIGUDEM | OC |
| 9 | DUGGONDI | N RAGHU | SA ENGLISH | ZPHS THOGARRAI | BC |
| 10 | DUGGONDI | A HARNADH | SGT | MP UPS MUDDUNUR | BC |
| 11 | DUGGONDI | G. SREEVIDHYA | SGT | MPPS LAKKAMARIPALLY | SC |
| 12 | GEESUGONDA | T RAVICHANDER | SA BIO SCI | ZPHS GEESUGONDA | BC |
| 13 | GEESUGONDA | A NAMRATHA | SGT | MPPS GEESUGONDA | BC |
| 14 | GEESUGONDA | M.JESINTHA | SGT | MPPS GANGADEVIPALLY | SC |
| 15 | GEESUGONDA | KATTA MANJULA | CRT MATHS | KGBV GEESUGONDA | OC |
| 16 | KHANAPUR | G SOMALAXMI | SA BIO SCI | ZPHS KHANAPUR | SC |
| 17 | KHANAPUR | J BHADRU | SGT | MPPS BUDHARAOPET | ST |
| 18 | KHANAPUR | T RAJU | SGT | ZPHS DABEERPET | BC |
| 19 | KHILA WARANGAL | K ANITHALATHA | SA PHY SCI | ZPHS MAMNOOR CAMP | BC |
| 20 | KHILA WARANGAL | G VENKATESHWARU | SGT | GPS SHAMBUNIPET | BC |
| 21 | KHILA WARANGAL | P CHAKRAPANI | SGT | GPS MIDLE FORT | BC |
| 22 | NALLABELLY | R SANTHOSH KUMAR | SA PHY SCI | ZPHS NALLABELLY | BC |
| 23 | NALLABELLY | K BHARATHI | SGT | MPUPS LENKALA PALLY | OC |
| 24 | NALLABELLY | K RAM MURTHY | SGT | MPPS PANTHULU PALLY | BC |
| 25 | NALLABELLY | J KUMARASWAMY | SGT | MPPS NARAKKAPET | SC |
| 26 | NALLABELLY | M BIKSHAPATHI | SGT | MPPS ASRAVELLI | BC |
| 27 | NARSAMPET | B THARACHAND | SGT | TWPS WADDARA COLONY | ST |
| 28 | NARSAMPET | P. NALINI | SA PHY SCI | ZPHS RAJUPET | OC |
| 29 | NARSAMPET | K SWAMY | SA PHY EDN | PM SHRI ZPHS(G) NARSAMPE | BC |
| 30 | NEKKONDA | B HARITHA | SA SOCIAL | ZPHS REDLAWADA | ST |
| 31 | NEKKONDA | B BHARATHI | SGT | MPPS NEKKONDA | SC |
| 32 | NEKKONDA | P PRATHAP | SGT | MPUPS AMEENPET | BC |
| 33 | NEKKONDA | V SRINIVAS RAO | PGT TELUGU | TGMS NEKKONDA | BC |
| 34 | PARVATHAGIRI | G RAMESH | SA BIO SCI | ZPHS GOPANAPALLY | BC |
| 35 | PARVATHAGIRI | MD MAHABOOB PASHA | SA PHY EDN | ZPHS KONKAPAKA | BC |
| 36 | PARVATHAGIRI | V SAMPATH | SGT | MP UPS ROLLAKAL | BC |
| 37 | RAYAPARTHY | C NAGARJNA RAO | SA BIO SCI | ZPHS KOLANPALLY | OC |
| 38 | RAYAPARTHY | B PURNACHANDER RAO | SA ENGLISH | ZPHS KOTHUR | OC |
| 39 | RAYAPARTHY | B RAJENDRAPRASAD | PSHM | MPPS KOTHUR | BC |
| 40 | RAYAPARTHY | T VASANTHA | SGT | MPUPS GANNARAM | BC |
| 41 | RAYAPARTHY | A LALITHA | SGT | MPPS THIRUMALAYAPALLY | OC |
| 42 | SANGAM | S SUSMITHA | SA ENGLISH | ZPHS ELGURURANGAMPET | BC |
| 43 | SANGAM | MD SABIR | SA HINDI | ZPHS SANGEM | OC |
| 44 | SANGAM | P RAVINDER | SGT | MPPS VALUNAIK THANDA | BC |
| 45 | WARANGAL | J RAVIKUMAR | SA TELUGU | GHS LAXMIPURAM | SC |
| 46 | WARANGAL | B SHARADHA | SA TELUGU | PV ANDHRA BALIKA HS (AIDE | OC |
| 47 | WARANGAL | G THULASI RANI | SGT | GPS MATWADA | OC |
| 48 | WARANGAL | C BHAVANI | SGT | GPS DESAIPET | BC |
| 49 | WARDHANNAPET | A.SATHEESH | SA PHY SCI | ZPHS CHENNARAM | OC |
| 50 | WARDHANNAPET | M VENKATESHAM | PET | ZPHS NALLABELLY | BC |

# వై99 యాప్‌లో హనీ ట్రాప్.. యువకుడి నుంచి రూ.14.75 లక్షలు మోసం

### 'లావణ్య' పేరుతో పరిచయం.. నమ్మకం పెంచుకుని భావోద్వేగ ఒత్తిడితో డబ్బులు బదిలీ చేయించిన నిందితుడు సేలంలో అరెస్ట్

**వరంగల్, 4 సెప్టెంబర్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వై99 యాప్ ద్వారా యువకుడితో పరిచయం పెంచుకుని, 'లావణ్య' అనే మహిళగా నటిస్తూ హనీ ట్రాప్‌కు పాల్పడి రూ.14.75 లక్షలు మోసం చేసిన నిందితుడిని వరంగల్ సైబర్ క్రైమ్ పోలీసులు తమిళనాడు రాష్ట్రంలోని సేలం జిల్లాలో అరెస్ట్ చేశారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, వరంగల్ పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో ఈ చర్యలు చేపట్టారు. వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 21/2026 కేసులో వరంగల్‌కు చెందిన 32 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తుమ్మ ఉదయ్ కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో నిందితుడు వై99 వెబ్‌సైట్ ద్వారా 'లావణ్య' అనే మహిళ పేరుతో బాధితుడికి పరిచయమైనట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం బాధితుడితో సన్నిహితంగా మెలుగుతూ అతని నమ్మకాన్ని సంపాదించిన నిందితుడు అత్యవసర అవసరాలు, విద్య--పరిశోధన ఖర్చులు, వైద్య అవసరాలు, వ్యక్తిగత అవసరాలు తదితర కారణాలను చెబుతూ బాధితుడిపై భావోద్వేగపూరిత ఒత్తిడి తీసుకొచ్చి పలుమార్లు డబ్బులు బదిలీ చేయించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. వివిధ బ్యాంకు ఖాతాలు, యూపీఐ లావాదేవీల ద్వారా బాధితుడి నుంచి మొత్తం రూ.14,75,100 మోసం చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.




సాంకేతిక ఆధారాలు, ఆర్థిక లావాదేవీలను విశ్లేషించిన ప్రత్యేక పోలీసు బృందం నిందితుడి ఆచూకీని గుర్తించి తమిళనాడు రాష్ట్రంలోని సేలం జిల్లాలో అతడిని అరెస్ట్ చేసింది. అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు దర్యాప్తును సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బి. శివకృష్ణ, దినేష్, భరత్, జహూర్ మొహమ్మద్ ప్రత్యేక బృందంగా నిర్వహించి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్‌లో పరిచయమయ్యే వ్యక్తులను పూర్తిగా నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఆర్థిక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాలు, డేటింగ్, చాటింగ్ యాప్‌ల ద్వారా పరిచయమయ్యే వ్యక్తులు డబ్బులు అడిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని, అలాగే జాతీయ సైబర్ నేరాల నివేదిక పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# కొడంగల్ నియోజకవర్గంలో డిగ్రీ, గురుకుల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

### మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రేవంత్ పర్యటన
### వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు అందుబాటులోకి రావాలని ఆదేశం
### భూములిచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్న సీఎం

**కొడంపల్, జై భీమ్ న్యూస్**

తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలోని మద్దూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో విచ్చేసిన ఆయన, మద్దూరులో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గురుకుల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చి నెలలోగా వేగవంతంగా పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తరగతులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాల పురోగతిని పరిశీలించిన రేవంత్ రెడ్డి... కళాశాల ప్రాంగణాన్ని మరింత విశాలంగా తీర్చిదిద్దేందుకు పక్కనే ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే చేసి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకను ఆదేశించారు. ఇదే సమయంలో గురుకుల భవన నిర్మాణానికి తమ అమూల్యమైన సొంత భూములను ఉచితంగా అందించిన దాతల ఉదారతను అభినందిస్తూ, వారికి వెంటనే 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

# తలలేని మొండెంలా ఎస్సీ కార్పొరేషన్

### రూ.1,000 కోట్లు కేటాయించి కార్పొరేషన్‌కు జీవం పోయాలి

### దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి: కెవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు




**హన్మకొండ, 4 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

ఎస్సీ కార్పొరేషన్‌ను గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేశాయని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు విమర్శించారు. ఒకప్పుడు అనేక మంది దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ నేడు నిధులు, కార్యాచరణ ప్రణాళిక లేక తలలేని మొండెంలా నిరుపయోగంగా మారిందని ఆరోపించారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ కార్పొరేషన్‌కు వెంటనే రూ.1,000 కోట్లు కేటాయించి పూర్వ వైభవం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో కెవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాజీవ్ యువశక్తి పథకం కింద సుమారు 16 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికైనా రుణం అందిన దాఖలాలు లేవని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌కు యాక్షన్ ప్లాన్, బడ్జెట్ లేకపోవడంతో పథకాలు అమలు కావడం లేదని తెలిపారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సుమారు 100 రకాల పథకాలను అమలు చేసి దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారని, ప్రస్తుతం కేవలం రెండు రకాల పథకాలకే పరిమితం చేసి కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తక్షణమే రూ.1,000 కోట్లు కేటాయించి దళితుల ఆర్థికాభివృద్ధికి విస్తృత స్థాయిలో పథకాలు అమలు చేయాలని కోరారు. దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములకు పట్టాలు లేకపోవడంతో వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే అవకాశం లేకుండా పోయిందని స్కైలాబ్ బాబు అన్నారు. దళిత రైతులకు సాగుకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు రైతుబంధు, రైతుబీమా వంటి ప్రభుత్వ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వేదికలు, చెత్త డంపింగ్ యార్డుల పేరుతో దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములను బలవంతంగా తీసుకుందని ఆరోపించారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు జారీ చేసి, సాగుకు అవసరమైన అన్ని రకాల సబ్సిడీలు, ప్రభుత్వ పథకాలను అందించాలని కోరారు. అసైన్డ్ భూములకు పట్టాల సాధన కోసం అన్ని సామాజిక తరగతులను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని ప్రకటించారు. ఈ సందర్భంగా కెవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితులకు చెల్లించాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియాను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రావాల్సిన పెండింగ్ ప్రోత్సాహకాలను కూడా వెంటనే అందించాలని కోరారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో దళితులు, పేదలకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు తగిన సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, సహాయ కార్యదర్శి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, ఇస్లావత్ రవీందర్, వేల్పుల రవీందర్, కోడెపాక సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 66 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

**హన్మకొండ, 4 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లాలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 66 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపిక చేశారు. సెప్టెంబర్ 5న నిర్వహించనున్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఎంపికైన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరి రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతల జాబితాను విడుదల చేశారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రభుత్వ, స్థానిక సంస్థలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి సేవలు, ప్రతిభ ఆధారంగా పురస్కారాలకు ఎంపిక చేశారు. కమలాపూర్, హనుమకొండ, శాయంపేట, ఎల్కతుర్తి, హసన్‌పర్తి, ధర్మసాగర్, ఇనవోలు, పార్కల్, వేలేరు, ఆత్మకూర్, భీమదేవరపల్లి, కాజీపేట, నడికూడ, దామెర తదితర మండలాల నుంచి ఉపాధ్యాయులు ఈ జాబితాలో ఉన్నారు. ప్రధానోపాధ్యాయుల విభాగంలో మూడ్ నిర్మల, జి.వి. రామారావు, బి. కుమార్, ఎన్. రవీందర్ రెడ్డి, కె. వాసంతి ఎంపికయ్యారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల విభాగంలో పి. వలియా, బట్టుల సదానందం, వరణాసి రవీందర్ ఉన్నారు. ప్రత్యేక అధికారిగా చి. ఆర్చనను ఎంపిక చేశారు. తెలుగు ఉపాధ్యాయుల విభాగంలో పొతుల ఉమాదేవి, రాజ్‌పుత్ శ్రీదేవి, ఆర్. అగ్ని జ్యోతి, తిరునగరి శ్రీదేవి, ఎం. సరోతం రెడ్డి, హిందీ ఉపాధ్యాయుల విభాగంలో దాసరి సువర్ణ రాజని, రఫీకా బేగం, ఫరూక్ సదత్ అలీ అహ్మద్, ఇంగ్లిష్ ఉపాధ్యాయుల విభాగంలో జి. బంగారు స్వామి, చి. శ్రీనివాస్, బి. జోసెఫిన్, సత్తూరి ప్రసాద్, జోరు గోవర్ధన్, ఎం. భాస్కర్ గౌడ్, ఐత శ్రీదేవి తదితరులు పురస్కారాలకు ఎంపికయ్యారు. గణిత ఉపాధ్యాయుల విభాగంలో ఎ. రాజశ్రీ, బోగి దయాకర్, గుర్రాల మల్లికార్జున్, బి. శ్రీనివాస్ రెడ్డి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల విభాగంలో పేరాల లావణ్య, ఎ. ప్రభాకర్ రెడ్డి, జీవశాస్త్ర విభాగంలో డి. వీరస్వామి, భౌతిక విద్య విభాగంలో కుండే కిరణ్, అరూరి సుమలత, కరుణాకర్ మునిగాల, రసాయన శాస్త్రంలో రామగిరి రాజు ఎంపికయ్యారు. ఇక సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల విభాగంలో మునావర్ యాస్మీన్, వెంగల చంద్రామౌళి, బాలబద్ర శ్రీధర్, అర్షం స్వామి, ఎస్. శ్రీదేవి, కొలిపాక పద్మలత, కటుకోజ్వాల సతీష్, గజవెల్లి విష్ణుమూర్తి, కురుమ పున్నం చందర్, ఎన్. రాజేశ్వరి, విద్యావతి, లక్కిరెడ్డి రాజు, ఎం. జయప్రద, పింగళి వెంకట్ రెడ్డి, మైదం శ్రీదేవి, డి. సునీత, వి. అంజని, నక్క సాంబయ్య, ఉడుత మహేందర్, బుజుగుండ్ల అనిల్‌కుమార్, బ్రహ్మచారి బాలోజు, శ్రీపాల్ రెడ్డి వంగాల తదితరులు ఉన్నారు. కేజీబీవీలకు చెందిన ఎం. స్వప్న, ఎ. శ్రీదేవి, వృత్తి విద్యా ఉపాధ్యాయుడిగా ఎంజాం శివకుమార్ కూడా అవార్డులకు ఎంపికయ్యారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి బసాని ప్రశాంతి రెడ్డి, పులి సాగిరాబాల, జుజ్జవరపు శ్రీవల్లి, పి. నరేష్ గుప్త, కె. రాకేష్, హెచ్. కుమారస్వామిలను కూడా పురస్కారాలకు ఎంపిక చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం, విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడం వంటి అంశాల్లో సేవలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి ఈ పురస్కారాలకు ఎంపిక చేసినట్లు విద్యాశాఖ తెలిపింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 66 మంది ఉపాధ్యాయులను సత్కరించడం ద్వారా వారి సేవలకు గౌరవం దక్కనుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరి రాజ్ గౌడ్ పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం!

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ అన్నారు. శుక్రవారం రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండలంలోని కొండపర్తి గ్రామంలోని కుమ్మరివాడ నుండి బస్టాండ్ వరకు నిర్మించే సీసీ రోడ్డును టెంకాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పరిపాలన శుభాకాంక్షలు తెలియజేస్తూ పేద ప్రజల జీవితాలలో సంతోషాన్ని నింపిందన్నారు... కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా పేదల పక్షాన నిలబడుతుంది ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు, రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్న బియ్యం, రూ.500 గ్యాస్, 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, మరియు విద్యా వైద్యంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ స్కూలు, నిర్మిస్తూ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించుటకు కృషి చేస్తున్నారు, ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల రూపాయల సహాయాన్ని అందజేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ సేవలను తెలియచేశారు.గ్రామ ప్రాంత ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఐనవోల్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోలేపల్లి శివశంకర్ రెడ్డి విలేజ్ ప్రెసిడెంట్ గద్దల సుమన్,కాంటెస్ట్ సర్పంచ్ వరంగంటి సత్తి రెడ్డి,ఉప సర్పంచ్ పిట్టల సుధీర్, సీనియర్ నాయకులు మందల నర్సింహారెడ్డి,వరంగంటి కమలాకర్ రెడ్డి, కట్కూరి పరమేష్ సుదర్శన్ రెడ్డి,సభ్యులు మాజీ సర్పంచ్ రాధిక శ్రీనివాస్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ మాదాసు బాబు,రహీం మాదాసు సునీల్, యూత్ అధ్యక్షుడు అరూర్ అశోక్, కట్కూరి రమేష్ (బిఎల్ఎ), ప్రజా ప్రతినిధులు పిట్టల మణిపాల్,కట్ట సాంబరాజు,కట్కూరి రాజు, సంగినేని సాంబయ్య, బుర్రకబిదాస్ గౌడ్, మహిళా నాయకురాలు కట్కూరి నీరజ,వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పిట్టల వెంకటస్వామి, మండల సమ్మిరెడ్డి యూత్ నాయకులు సూత్రపు సాయి, కేశ బోయిన శ్రీకాంత్, ముప్పిడి రామ్ విలాస్ మేస్త్రి సంఘం జిల్లా మండల అధ్యక్షులు మూల నరసింహులు, నీరటి కుమార్,వడియాల భూపాల్ రెడ్డి,సంగినేని సారయ్య,మెరుగు రాజు, అయినవోలు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్కూరి సునీల్ అధికారులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డ కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం సిగ్గుచేటు

**కాంగ్రెస్‌లో బీసీలకు ఒక న్యాయం.. రెడ్డి సామాజిక వర్గానికి మరో న్యాయమా? కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్**



**వరంగల్, 4 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

బీసీ బిడ్డ, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బీసీల ఆత్మగౌరవంపై దెబ్బకొట్టడమేనని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆరేగంటి నాగరాజు గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ, పీసీసీ నాయకత్వం కొండా సురేఖపై తీసుకున్న నిర్ణయం సరైంది కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేయూలో నిర్వహించిన మీడియా సమావేశంలో నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బీసీ మహిళా నాయకురాలు కొండా సురేఖపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మంత్రి పదవి నుంచి తొలగించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్డి సామాజిక వర్గానికి ఒక న్యాయం, బీసీలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తూ బీసీల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని తాము భావించేలోపే ఒక బీసీ మహిళా నాయకురాలిపై చర్యలు తీసుకోవడం బాధాకరమన్నారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన తీరును యావత్ బీసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఈటల రాజేందర్‌ను మంత్రి పదవి నుంచి తొలగించిన సందర్భంలో బీసీల ఆత్మగౌరవంపై దెబ్బకొట్టినందుకు రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహా తప్పిదం చేస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడిన సందర్భాల్లో క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని, అయితే కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత పటేల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కొండా సురేఖపై చర్యలు తీసుకోవడం వివక్షకు నిదర్శనమని నాగరాజు గౌడ్ ఆరోపించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులు ముఖ్యమంత్రిపై పలుమార్లు తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకుండా కేవలం బీసీ మహిళను బలి చేయడం సిగ్గుచేటని అన్నారు. బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న వైఖరి ఈ ఘటనతో బయటపడిందని విమర్శించారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, తెలంగాణలో బీసీల శక్తి ఏమిటో రాబోయే ఎన్నికల్లో నిరూపిస్తామని నాగరాజు గౌడ్ హెచ్చరించారు. బీసీ సమాజం కన్నెర్ర చేస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో రాబోయే ఎన్నికల్లో చూపిస్తామని, ప్రజలు తగిన సమాధానం చెబుతారని అన్నారు.

# మద్దూరు, దౌల్తాబాద్‌లో అభివృద్ధి పనులపై సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలన

**నిర్దేశిత గడువులో నిర్మాణాలు పూర్తి చేయాలి.. నాణ్యత విషయంలో రాజీ వద్దు**





**హైద్రాబాద్, 4 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వికారాబాద్, నారాయణపేట జిల్లాల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి, విద్యా సంస్థల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నారాయణపేట జిల్లా మద్దూరులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను సీఎం పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కళాశాల ప్రాంగణాన్ని సందర్శించిన ఆయన భవన డిజైన్లు, లేఅవుట్‌ను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పలు మార్పులు సూచించారు. కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం మద్దూరులో ప్రభుత్వం నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రజల అవసరాల కోసం పదేళ్ల క్రితం కొందరు తమ సొంత డబ్బుతో కొనుగోలు చేసిన భూమిని అనంతరం ప్రభుత్వానికి అప్పగించగా, అదే స్థలంలో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు అధికారులు సీఎంకు వివరించారు. పాఠశాల నిర్మాణ ప్రణాళికలను పరిశీలించిన సీఎం ప్రాంగణమంతా కలియతిరిగి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడి వారి సమస్యలు, విజ్ఞాపనలను స్వీకరించారు. గతంలో పాఠశాల కోసం భూములు ఇచ్చిన రైతులను గుర్తించి వారితో మాట్లాడిన సీఎం, ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా దౌల్తాబాద్ మండలంలోని గోకఫసల్‌వాద్ గ్రామంలో బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, దౌల్తాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల నిర్మాణ పనులను కూడా సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ఆయా నిర్మాణాల పురోగతి, ప్రణాళికలు, పనుల నాణ్యతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణాలు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. పర్యటన సందర్భంగా స్థానికులను పలకరిస్తూ, వారితో కరచాలనం చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**వరంగల్, 4 సెప్టెంబర్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటైన శ్రీకృష్ణ జన్మాష్టమిని చారిత్రక వరంగల్ నగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. సకల జనుల శ్రేయస్సు, లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగానే ఈ ఏడాది కూడా జన్మాష్టమి వ్రతాచరణను విశేష భక్తిశ్రద్ధలతో ఆలయ అధికారులు నిర్వహించారు. జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 4 గంటల నుంచే అమ్మవారికి నిత్యాహ్నిక పూజలను యథావిధిగా నిర్వహించి, శ్రీకృష్ణ జన్మాష్టమి వ్రతాచరణకు అమ్మవారి అనుజ్ఞ తీసుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. భక్తులు ఉపవాస దీక్షకు సంకల్పం చేసి శ్రీకృష్ణ నామస్మరణతో ఆలయంలో నిర్వహించిన విష్ణు పంచాన యాగంలో పాల్గొన్నారు. యాగశాలలో వేదపండితులు వేదమంత్రోచ్చారణల మధ్య యాగాన్ని నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. సాయంత్రం పూజల అనంతరం అమ్మవారిని శ్రీకృష్ణుడి రూపంలో ప్రత్యేకంగా అలంకరించడం ఈ వేడుకల ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పీతాంబరం, నెమలి పింఛం, వేణువు, పుష్పాలంకరణలతో అమ్మవారిని బాలకృష్ణుడిగా అలంకరించేందుకు సుమారు గంట సమయం పట్టింది. అలంకరణ పూర్తయిన తర్వాత రాత్రి 8.30 గంటలకు శ్రీకృష్ణ రూపంలో ఉన్న అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించి 21 రకాల భోగాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈసారి జన్మాష్టమి రోజునే శుక్రవారం కావడంతో శ్రీ భద్రకాళీ అమ్మవారి దర్శనానికి ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. మహిళలు, చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయం అంతా భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి--నీలిమ దంపతులు, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపీఎస్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి మహదాశీర్వచనం అందించి అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి రామల సునీత మాట్లాడుతూ, స్కాంద పురాణం, భవిష్య పురాణం, విష్ణు ధర్మోత్తర పురాణం తదితర శాస్త్రగ్రంథాల్లో పేర్కొన్న విధంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వ్రతాన్ని ఆచరించడం విశేష పుణ్యఫలాలను ప్రసాదిస్తుందని తెలిపారు. రోహిణీ నక్షత్రయుక్త అష్టమి రోజున ఉపవాస దీక్ష, అర్ధరాత్రి శ్రీకృష్ణ పూజ, నైవేద్యం, పారణ వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తే సకల పాపాలు తొలగి లక్ష్మీకటాక్షం లభిస్తుందని పేర్కొన్నారు. భక్తులందరూ క్రమశిక్షణతో దర్శనం చేసుకునేలా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, రోజు మొత్తం శ్రీకృష్ణ నామస్మరణ, భజనలు, పూజలు, ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగాయి.